
ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
## ఉమ్మడి నల్గొండ జిల్లా
బుధవారం 03-06-2026 | పేజీలు :08



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**కోదాడ, జూన్ 02 (విజన్ ఆంధ్ర):**



కోదాడ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చిందని ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో కోదాడ పట్టణం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని స్పష్టం చేశారు. మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారంతో మౌలిక వసతుల కల్పనతో పాటు పట్టణ సుందరీకరణకు మున్సిపల్ పాలకమండలి నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో పట్టణాన్ని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన స్థిరాస్తి వ్యాపారి!

**కోదాడలో 60 మంది రైతుల ఆందోళన**

**డబ్బులు ఇవ్వలేనంటూ24 మందికి నోటీసులు, పరారీలో వ్యాపారి**



**కోదాడ, జూన్ 02 (విజన్ ఆంధ్ర):**
నమ్మకమే పెట్టుబడిగా భావించిన రైతులకు ఓ స్థిరాస్తి వ్యాపారి భారీ షాక్ ఇచ్చిన ఘటన సూర్యాపేట జిల్లా కోదాడలో కలకలం రేపుతోంది. మంగళవారం పట్టణంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇంటి ముందు బాధితులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు సుమారు 60 మంది రైతుల నుంచి వివిధ అవసరాల పేరుతో దాదాపు రూ.11 కోట్ల వరకు అప్పుగా తీసుకున్న వ్యాపారి, ఇప్పుడు డబ్బులు తిరిగి చెల్లించలేనంటూ నోటీసులు పంపించి పరారైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధిత రైతుల వివరాల ప్రకారం, స్థానికంగా స్థిరాస్తి వ్యాపారం నిర్వహిస్తున్న వ్యక్తి తన వ్యాపార అవసరాల కోసం రైతుల నుంచి దశలవారీగా డబ్బులు తీసుకున్నాడు. వ్యాపారంలో వచ్చిన ఆదాయంతో నిర్ణీత సమయంలో మొత్తం చెల్లిస్తానని హామీ ఇవ్వడంతో రైతులు అతడిని నమ్మి లక్షల రూపాయల చొప్పున అప్పుగా ఇచ్చారు. ఈ క్రమంలో మొత్తం రూ.11 కోట్ల వరకు సొమ్ము అతని వద్దకు చేరినట్లు తెలుస్తోంది. (మిగతావార్త 2వ పేజీలో )

# అమరుల త్యాగాల ఫలమే నేటి తెలంగాణ

**ధాన్యం కొనుగోలులో జిల్లా ముందు వరుసలో ఉంది**

**నల్లగొండ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, జూన్ 2 (విజన్ ఆంధ్ర)**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడి12 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 13వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని నల్లగొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రోడ్లు ల భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రజలకుఅవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో అమర వీరుల త్యాగఫలితంగా 4 కోట్ల ప్రజల 60 ఏళ్ల ప్రత్యేక రాష్ట్ర కల సాకారమైందని ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా విప్లవాల పురిటిగడ్డ అని, సాయుధ పోరాటం నుండి మలిదశ ఉద్యమం వరకు ఈ గడ్డ సింహభాగం పాత్ర పోషించిందని కొనియాడారు. నాడు ప్రజల ఆకాంక్ష కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా విసిరికొట్టి, ఆమరణ నిరాహార దీక్షకు దిగిన చరిత్ర తనదని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి పథంలోదూసుకుపోతోందని, నల్లగొండ జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో అగ్రభాగాన నిలబెట్టే బాధ్యత తనదని ఆయన స్పష్టం చేశారు. మార్చి 6 నుండి జూన్12వరకు 99 రోజుల పాటు జరుగుతున్న "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సాధించిన వివిధ శాఖల ప్రగతి వివరాలను మంత్రి వెల్లడించారు.



జిల్లాలో మహిళలు,ట్రాన్స్ జెండర్లకు, ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటివరకు 10 కోట్ల 83 లక్షల ఉచిత ప్రయాణాల ద్వారా రూ.508.85 కోట్ల లబ్ది చేకూరింది. రూ.500 కే గ్యాస్ సిలిండర్ పథకం కింద 2,52,963 మంది లబ్ధిదారులకు రూ.44.12 కోట్ల సబ్సిడీ అందించారు. యాసంగి 2025-26 సీజన్‌లో క్వింటాకు రూ.2,389 మద్దతు ధర చెల్లించి,459 కేంద్రాల ద్వారా 7,24,033 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి నల్లగొండ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపిన జిల్లా కలెక్టర్‌ను మంత్రి అభినందించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే 78,650 మంది రైతుల ఖాతాల్లో రూ.1223.88 కోట్లు జమ చేశారు. రైతు భరోసా కింద వానాకాలం,యాసంగి సీజన్లలో కలిపి వందల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతు రుణమాఫీ పథకం కింద 2,33,981 మంది రైతులకు రూ.2004.83 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. జిల్లాలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే 2,51,117 మంది వినియోగదారులకు జీరో బిల్లులు జారీ చేశారు. (మిగతావార్త 2వ పేజీలో )

# కేసీఆర్ పాలనలోనే కోటి ఉద్యోగాల సృష్టి: జగదీష్ రెడ్డి

## నల్లగొండలో 'రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్' యాప్ ప్రారంభించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, జూన్2,(విజన్ ఆంధ్ర)**
వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉపయోగపడేలా రూపొందించిన'రాకేష్ రెడ్డి-ఈ క్లాసెస్'యాప్‌ను నల్లగొండలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల పోటీ పరీక్షలకు ఒకే చోట పరిష్కారం దొరికేలా యాప్ రూపొందించడం అభినందనీయమన్నారు.'కాక్రోచ్' లాంటి యాప్‌కు15 రోజుల్లోనే15 కోట్ల మంది ఫాలోవర్లుగా మారడం ప్రభుత్వాల పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని వాక్యానించారు. తెలంగాణలో నేడు ఒక సీఎం పది నిమిషాలు కూడా ప్రసంగించలేని దౌర్భాగ్య పరిస్థితి ఉంది,ఇది సీఎం అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. కేసీఆర్ అద్భుతంగా పాలించి ప్రత్యక్షంగా,పరోక్షంగా కోటి ఉద్యోగాలు సృష్టించారు. ఒక్క కరెంట్ విభాగంలోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం. దేశంలోనే అత్యుత్తమ ఇండస్ట్రియల్ పాలసీతో 20 లక్షల మందికి ప్రత్యక్షంగా కేసీఆర్ ఉద్యోగాలు కల్పించారని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్రంలో సాగుభూమి1.20 కోటి ఎకరాలు,మూడేళ్లలోనే అదనంగా కోటి ఎకరాలు సాగులోకి వచ్చి మొత్తం సాగుభూమి 2.10 కోట్ల ఎకరాలకు చేరింది. దీంతో పరోక్షంగా 50 లక్షల మందికి ఉపాధి కల్పించాం. కేసీఆర్ హయంలో రాష్ట్ర జీఎస్‌డీపీ 3 లక్షల కోట్ల నుంచి 15 లక్షల కోట్లకు చేరిందని,కరెంట్, తాగునీటిని అద్భుతంగా అందించాం,కృష్ణా,గోదావరి నదుల నీళ్లను తెచ్చి సురక్షితంగా ఇంటింటికీ సరఫరా చేశామన్నారు. సీఎంకు'జై తెలంగాణ'అనడమే ఇష్టం ఉండదని,ఆయనకు రాష్ట్రంపై ప్రేమ లేదనని,మళ్లీ అధికారంలోకి వచ్చే ఛాన్స్ లేదని రేవంత్ రెడ్డికే అర్థమైందనీ వ్యక్తం చేశారు. ఇప్పటికీ గుజరాత్‌లో ఆరు గంటల కరెంట్‌నే ఇస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే. కాంగ్రెస్,బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికీ కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా పథకాలు లేవు. తెలంగాణ గురించి మాట్లాడుకోవడమే ఈ రెండు పార్టీలకు ఇష్టం ఉండదు. నేడు రాష్ట్ర అవతరణ దినోత్సవంలో ఎండ కొడుతుందని10 నిమిషాల్లోనే కార్యక్రమం ముగించుకొని వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి. ఇలాంటి వారి చేతిలో రాష్ట్రాన్ని పెట్టామని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కృష్ణా,గోదావరి నదుల మధ్య కేసీఆర్ తెచ్చిన తెలంగాణ చరిత్ర నేటి (మిగతావార్త 2వ పేజీలో )



## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: ఎస్పీ నరసింహ



**తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ నరసింహ**

తుంగతుర్తి, జూన్ 2 ( విజన్ ఆంధ్ర)
సూర్యాపేట జిల్లా వార్షిక తనిఖీల కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ మంగళవారం తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించి ఎస్పీకి స్వాగతం పలికారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, కవాతు, ఆయుధ సామగ్రిని పరిశీలించిన ఎస్పీ సిబ్బంది పనితీరును సమీక్షించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, ఫిర్యాదుల నమోదు, దర్యాప్తు పురోగతి, అంతర్జాల సేవల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిర్యాదుదారులకు భరోసా కల్పిస్తూ ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నేరాల దర్యాప్తు, కేసుల చేదనలో సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. (మిగతావార్త 2వ పేజీలో )

## నాగరాజుకు డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలి

**గరిడేపల్లి, జూన్ 2 విజన్ ఆంధ్ర**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గరిడేపల్లి మండల పరిధిలోని రాయనిగూడెం గ్రామంలో తెలంగాణ ఉద్యమ అమరవీరుడు పిడమర్తి నాగరాజును హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ సన్మానించారు. తెలంగాణ ఉద్యమంలో బలిదానానికి సిద్ధపడి తన రెండు కాళ్లు, ఎడమ చేతిని కోల్పోయిన నాగరాజును పరామర్శించి ఆయనతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ముగిసినా ఉద్యమకారుల గౌరవం ఎప్పటికీ నిలిచే ఉంటుందని, తెలంగాణ చరిత్రలో ప్రతి ఉద్యమ కారుడు ఒక సజీవ అధ్యాయమని అన్నారు. ఉద్యమకారుల త్యాగాల పునాదిపైనే తెలంగాణ రాష్ట్రం నిర్మితమైందని పేర్కొన్నారు.ఉద్యమం కోసం సర్వస్వం కోల్పోయిన నాగరాజుకు హుజూర్‌నగర్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్లలో తొలి ప్రాధాన్యంతో ఇల్లు కేటాయించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు.కార్యక్రమంలో రాం సైదులు, పల్లెపంగు నాగరాజు, హేమ్లా నాయక్, తకెళ్ళనాగార్జున, నరేష్ కుమార్, షేక్ నాగుల్ మీరా పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే

**తుంగతుర్తి, జూన్ 2: ( విజన్ ఆంధ్ర)**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మందుల సామేలు పాల్గొని తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎందరో అమరుల త్యాగాలు, సబ్బండ వర్ణాల ప్రజల పోరాట స్ఫూర్తి, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షల ఫలితంగా ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను సాకారం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన తెలిపారు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, , మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, నల్లు రామచంద్రారెడ్డి, రామచంద్రయ్య, మాచర్ల అనిల్, గంగరాజు యాదవ్, దాసరి శీను, పోలపాక రామచంద్రు, సుధాకర్ గౌడ్, మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో తెలంగాణ..

**శాలిగౌరారం, జూన్ 2 ( విజన్ ఆంధ్ర)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అభివృద్ధి పథంలో తెలంగాణ పయనిస్తుందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇస్లావత్ చీనా నాయక్, మార్కెట్ కమిటీ సభ్యులు,సిబ్బంది, రైతులు పాల్గొని తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలుప ుకుంటూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని సంకల్పించారు.

## కేసీఆర్ పాలనలోనే కోటి ఉద్యోగాల సృష్టి:జగదీష్ రెడ్డి

ఘనత,తెలంగాణను చూసి ప్రపంచ మంతా నేర్చుకునేలా పాలన సాగించిన దార్శనికుడు కేసీఆర్,ఉద్యోగ నోట "ఎ" కేషన్ల కోసం సాగే పోరాటాల్లో యువత,నిరుద్యోగులు ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం యువనేత రాకేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఈ యాప్ ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఎన్నో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ యువకులకు ఉద్యోగ కల్పనలో విఫలం అయిందని విమర్శించారు. కెసిఆర్12 ఏళ్ల కాలంలో ఎన్నో ఉద్యోగాలు కల్పించారని చెప్పారు. రేవంత్ రెడ్డి రెండున్నర సంవత్సరాల కాలంలో ఏ ఒక్క ఉద్యోగం కల్పించలేదని అన్నారు. యువత ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో నిరుద్యోగులకు అండగా ఉండడానికి ఆన్లైన్ యాప్ ను రూపొందించమని చెప్పారు. ఈ క్లాసెస్ ఆఫ్ యువతకు ఎక్కడున్నా ప్రిపరేషన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే అన్ని రకాల పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్ ఇందులో క్లుప్తంగా ఉంటుందన్నారు. దీనిని నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని కోరారు. నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి,,మాజీ ఎంపీ లింగయ్య యాదవ్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

నేరాలకు పాల్పడిన వారిని త్వరితగతిన గుర్తించి బలమైన సాక్ష్యాధారాలతో కోర్టుల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు, తప్పుడు ప్రవర్తన కలిగిన వారిపట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వారిపై రౌడీషీట్లు తెరిచి అవసరమైతే పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సస్పెక్ట్ షీట్లు, రౌడీ షీట్లు, విలేజ్ హిస్టరీ షీట్లను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రజలు తమ ఇళ్లలో, వ్యాపార సంస్థల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని, కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని చెప్పారు. బాధితులు ఏ సమయంలోనైనా పోలీస్ సహాయం కోసం డయల్-100 లేదా డయల్-112కు కాల్ చేయవచ్చని, ఫిర్యాదులపై వెంటనే స్పందించి అవసరమైతే బాధితుల ఇంటి వద్దకే వెళ్లి ఫిర్యాదులు స్వీకరిస్తున్నామని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.యువతను గంజాయి వంటి మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, గతంలో నమోదైన కేసుల నిందితులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు.మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక సాంకేతిక బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు.అపరిచితుల మాటలు నమ్మి డబ్బులు పంపడం, వ్యక్తిగత బ్యాంకు వివరాలు పంచుకోవడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు.వ్యవసాయ సీజన్ నేపథ్యంలో నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లోకి వచ్చి విడి విత్తనాలు విక్రయించే వ్యక్తుల నుంచి కొనుగోలు చేసే ముందు ధృవీకరించుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు కల్పించామని తెలిపారు.అనంతరం పోలీస్ సిబ్బందితో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ప్రసన్నకుమార్, నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, తుంగతుర్తి ఎస్ఐ క్రాంతికుమార్, నూతనకల్ ఎస్సై నాగరాజు, మద్దిరాల ఎస్ఐ వీరన్న, డిసిఆర్ బి ఎస్ ఐ యాకూబ్, ఆర్ ఎస్సై అన్వర్ తో పాటు డీసీఆర్‌బీ, టెక్నికల్ టీం మరియు తుంగతుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

**బీబీనగర్ జూన్ 2 (విజన్ ఆంధ్ర)**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బీబీనగర్ మండల పరిషత్ ఆఫీస్ లో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధుల సమక్షంలో జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ , గోలి పింగళ్ రెడ్డి , పొట్టోల శ్యామ్ గౌడ్ , మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్, కో ఆప్షన్ మెంబర్ ఎం డి అక్బర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , అధికారులు మరియు పత్రిక విలేకరులు పాల్గొన్నారు

## అమరుల త్యాగాల ఫలమే నేటి తెలంగాణ



దీనికోసం ప్రభుత్వం రూ.184.40 కోట్ల సబ్సిడీ భరించింది.మొదటి విడతలో జిల్లాకు 18,837 ఇండ్లు మంజూరు కాగా, పురోగతిలో ఉన్న గృహాలకు ఇప్పటివరకు రూ.275 కోట్లు లబ్ధిదారులకు చెల్లించారు. 2,067 గృహాలు పూర్తి కాగా, రెండవ విడతలో ప్రతి నియోజకవర్గానికి మరో 2,000 ఇండ్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.నాగార్జునసాగర్ ఎడమ కాలువ లైనింగ్ పనులకు రూ.54 కోట్లు, ఏఎంఆర్, ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు హై-లెవల్ పనులకు రూ.444 కోట్లు, లో-లెవల్ పనులకు రూ.52 కోట్లు మంజూరు చేసి పనులు పురోగతిలో ఉన్నాయి.డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ హెడ్ రీచ్ పనులకు రూ.1800 కోట్లు మంజూరయ్యాయి. హెచ్ ఏ ఎం మోడల్ కింద జిల్లాలో ఫేజ్-1లో 532.05 కి.మీ రహదారుల వెడల్పు పనులకు రూ.1457.66 కోట్లు మంజూరయ్యాయి. ప్లాన్ నిధుల కింద రూ.949.95 కోట్లు, నల్లగొండ పట్టణంలో ఘాట్ రోడ్డు నిర్మాణానికి రూ.140 కోట్లు మంజూరై పనులు పురోగతిలో ఉన్నాయి.రూ.20 కోట్లతో నల్లగొండ ఐటిఐ ప్రాంగణంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభించారు. ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపడుతున్నారు.మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఈ ఏడాది నుండి బి.ఫార్మసీ,లా కాలేజీ తరగతులు ప్రారంభమవుతున్నాయి.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం వల్ల జిల్లాలో 11,388 మంది లబ్ధి పొందారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఉన్నతీకరణకు రూ.32.85 కోట్లు మంజూరయ్యాయి.రూ.40 కోట్లతో నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల పనులు పురోగతిలో ఉన్నాయి.4 యూనిట్ల నిర్మాణం పూర్తయి వాణిజ్య విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైంది.రోజుకు సుమారు 76.8 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. మిగిలిన ఒక యూనిట్ పనులు 2026 జూలై నాటికి పూర్తవుతాయి.నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ'అరైవ్-అలైవ్' కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, మాదకద్రవ్యాల నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకుంటోంది.జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులు,జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్,ఎస్పీ శరత్ చంద్ర పవార్,జిల్లా అధికార యంత్రాంగం,బ్యాంకు అధికారులు,మీడియా మిత్రులకు మంత్రి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ అస్తిత్వాన్ని తెలియజేసేలా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.వివిధ శాఖల శకటాల ప్రదర్శనను మంత్రి తిలకించారు.విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.తెలంగాణ రాష్ట్ర అమరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.చండూరు మండలంఉడతలపల్లి గ్రామానికి చెందిన కొరివి శ్రీదేవి-శివ దంపతులకు ఇందిరమ్మ ఇంటి గృహపత్రాన్ని అందజేశారు.మెప్మా ద్వారా లబ్ధిదారులకు రూ.6 కోట్ల 46 లక్షల 50 వేల చెక్కును,స్వయం సహాయక మహిళా సంఘాలకు స్త్రీ నిధి రుణాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం,శంకర్ నాయక్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి,అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,స్థానిక కార్పొరేటర్ కవిత,జిల్లా అధికారులు,ఇతర ప్రజాప్రతినిధులు,పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన స్థిరాస్తి వ్యాపారి!

అయితే ఇటీవల ఆ వ్యాపారి రైతులకు నోటీసులు పంపించి, ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేవని, కనీసం ఏడాది వరకు డబ్బులు తిరిగి చెల్లించే పరిస్థితి లేదని పేర్కొన్నట్లు బాధితులు చెబుతున్నారు. దీంతో ఒక్కసారిగా ఆందోళనకు గురైన రైతులు అతడిని సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేకపోవడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి.వ్యాపారి ఇంటికి వెళ్లిన బాధితులకు నిరాశే ఎదురైంది. అతడు ఇంట్లో లేకపోవడంతో పాటు, కుటుంబ సభ్యులు కూడా స్పష్టమైన సమాధానం ఇవ్వకపోవడంతో వ్యాపారి పరారైనట్లు రైతులు ఆరోపిస్తున్నారు.దీంతో ఆగ్రహానికి గురైన బాధితులు వ్యాపారి నివాసం ఎదుట టెంట్ ఏర్పాటు చేసి నిరవధిక ధర్నా ప్రారంభించారు. తమ కష్టార్జిత సొమ్ము తిరిగి వచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు.మా జీవితకాల పొదుపులను నమ్మి ఇచ్చాం. ఇప్పుడు ఏడాది వరకు డబ్బులు ఇవ్వలేనని చెప్పడం అన్యాయం. మా సొమ్ము పూర్తిగా తిరిగి వచ్చే వరకు ఇక్కడి నుంచి కదలము" అని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు చెల్లించే వరకు పోరాటమేవ్యాపారి బకాయిలు పూర్తిగా చెల్లించే వరకు ధర్నా విరమించబోమని రైతులు ప్రకటించారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని, పరారీలో ఉన్న వ్యాపారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కోదాడలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రైతుల కష్టార్జిత సొమ్ము భవితవ్యంపై ఆందోళన వ్యక్తమవుతోంది

## సీతారాంపురం పంచాయతీ కార్యదర్శిగా రాజశేఖరరెడ్డి బాధ్యతల స్వీకరణ

**హుజూర్‌నగర్, జూన్ 2(విజన్ ఆంధ్ర):**



మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా చక్ర రాజశేఖరరెడ్డి ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అద్దంకి సైదేశ్వరరావు, ఉప సర్పంచ్ కాచవరపు వెంగళరావు వార్డు సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. నూతన కార్యదర్శి అందరినీ సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు.

## వేడుకగా జెండా ఆవిష్కరణ..

**హుజూర్‌నగర్, జూన్ 2(విజన్ ఆంధ్ర):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవను పురస్కరించుకుని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అద్దంకి సైదేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యదర్శి రాజశేఖరరెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ సందర్భంగా గ్రామస్తులకు మిఠాయిలు పంపిణీచేశారు.

## రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలి

**తుంగతుర్తి, జూన్ 2: ( విజన్ ఆంధ్ర**



)రైతులపై భారాలు మోపే విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల పేరుతో రైతుల మోటార్లకు ప్రీ-పెయిడ్ మీటర్లు బిగించే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఆయన అన్నారు. ఉచిత విద్యుత్ పథకాన్ని ఎత్తివేసే ప్రయత్నాలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా రైతు ఉద్యమం తప్పదని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తుంగతుర్తి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జాతీయ పతాకాన్ని తాటికొండ సీతయ్య ఆవిష్కరించగా, పార్టీ పతాకాన్ని గోపగాని శ్రీనివాస్ ఎగురవేశారు. . ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు గుండగాని రాములు గౌడ్, సర్పంచులు ఎల్లయ్య, శ్రీనివాసరెడ్డి, వెంకటమ్మ కర్ణాకర్, మెదడుల రమేష్, నాయకులు సింహాద్రి, వెంకట్, రాములు, రవి, రవి నాయక్, భగవాన్, వెంకట్ నర్సు, మల్లెపాక రాములు, జానీ, శంకర్, నాగయ్య, బర్ల సోమన్న, దశరథ్, శ్రీను, గోపాల్, గునిగంటి యాదగిరి, గోపగాని శ్రీనివాస్, సోమేష్, తడకమళ్ల రవి, మల్లేష్ పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**భువనగిరి జూన్2(విజన్ ఆంధ్ర):**

మోటకొండూరు మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేశం , సర్పంచ్ భూమాండ్ల జయమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని, అందుకే సోనియమ్మ నాయకత్వంలో సాధించుకున్నామని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరుల త్యాగాలు,సకలజనుల చేసిన పోరాటం మారువలేనివి

**భువనగిరి జూన్ 2(విజన్ ఆంధ్ర):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బిఎన్ తిమ్మాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి జాతీయ జండాను ఎగుర వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని,రాష్ట్ర సాధన కోసం సకల జనుల చేసిన పోరాటం గొప్పదని,రాష్ట్ర ప్రజలందరి సహకారంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం సంతోషకరమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ,వార్డు సభ్యులు,మాజీ ఉప సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ

**భువనగిరి జూన్2 (విజన్ ఆంధ్ర):**



యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా పార్టీ కార్యాలయ ఆవరణలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న పలువురు ఉద్యమకారు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ

**యాదాద్రి జూన్ 02 వలిగొండ (విజన్ ఆంధ్ర)**



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని వలిగొండ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు మండల ప్రత్యేక అధికారి జగన్నాథ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు జాతీయ జెండాను ఆవిష్కరించి మండల ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ తెలంగాణ తల్లి చిత్రపటానికి, బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ, ప్రొఫెసర్ కె. జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర అవతరణ ప్రజల ఆకాంక్షల ఫలితమని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం విద్యార్థులు,యువకులు,ప్రజా సంఘాల నాయకులు చేసిన ఉద్యమాలు,త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని వివరించారు అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జి జలంధర్ రెడ్డి స్థానిక సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్య భీమానాయక్ సూపరిండెంట్ నిరంజన్ మండల పంచాయతీ అధికారి వై ప్రేమలత సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ సిద్ధార్థ జూనియర్ అసిస్టెంట్ ఎండి సమియోద్దీన్ నాయకులు తుమ్మల యుగేందర్ రెడ్డి కాసుల వెంకన్న కొండూరు సాయి మైసొల్ల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఆత్మకూర్(ఎం) జూన్ 2 (విజన్ ఆంధ్ర)**



లింగరాజుపల్లి గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆత్మకూర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం గ్రామ పంచాయతి సిబ్బందికి సబ్బులు బట్టలు అందజేసి వారిని సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు దశాబ్దాల కలను నిజం చేసిన ఉద్యమకారులకు తెలంగాణ కోసం ప్రాణాల ర్పించిన అమరవీరులకు తలుచుకొని మన భాష మన యాస గర్వంగా తలెత్తుకున్నకార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్షపతి వార్డు సభ్యులుపాల్గొన్నారు.

## విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత

**శాలిగౌరారం, జూన్ 2(విజన్ ఆంధ్ర)**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కట్టా లక్ష్మీ-వెంకట్ రెడ్డి 2025-2026 విద్యా సంవత్సరంలో గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులలో స్కూల్ ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు బి మైథిలి, కె ప్రశాంత్లకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేసి శాలువాతో సన్మానించారు.అలాగే ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు కూడా నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అనంతరం పదవ తరగతి టాపర్లతో పాటు విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరఫున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కట్ట వెంకటరెడ్డి,వార్డు సభ్యులు జానమ్మ, సంతోష్,వెంకన్న, మత్స్యగిరి, సైదులు, పంచాయతీ కార్యదర్శి చింత నరేందర్, ఉపాధ్యాయులు చారి, సరితారాణి, మాజీ సర్పంచ్ బోడ నర్సయ్య, దొనకొండ అంజయ్య, వెంకన్న ,దండెం కళ్యాణి , అవురోజి పద్మ, పర్వీన్, వరలక్ష్మి, జానకమ్మ, రాధమ్మ, జ్యోతి, సుజాత,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వర్ణ గిరిలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం.

**భువనగిరి జూన్ 2(విజన్ ఆంధ్ర):**



విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి ద, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**శాలిగౌరారం, జూన్ 2(విజన్ ఆంధ్ర)**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ శాలిగౌరారం మండల అధ్యక్షుడు తోట వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా తోట వినోద్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో మాజీ కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ పాత్ర ఎంతో గొప్పదని, పార్లమెంట్‌లో ఆమె బలంగా గళం వినిపించడం వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఓగోటి సైదులు, మండల ప్రధాన కార్యదర్శి షాడ శ్యాంసుందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాధగోని యాదగిరి, మేడిపల్లి పాండురంగయ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు వేముల ఆంజనేయులు, జిల్లా నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, మండల నాయకుడు ఆకుల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి నేషనల్ సెక్రటరీగా...విపూరి పరాంకుశం

**శాలిగౌరారం, జూన్ 2 (విజన్ ఆంధ్ర)**



సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేస్తున్న విపూరి పరాంకుశంకి అరుదైన గౌరవం దక్కింది. జాతీయ మానవ హక్కుల మండలి (ఎన్‌హెచ్‌ఆర్‌సి) వాలంటరీ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థలో గత నాలుగు సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ సేవలో విశేష పాత్ర పోషించినందుకు గుర్తింపుగా ఆయనను జాతీయ స్థాయిలో నేషనల్ సెక్రటరీ స్పెషల్ టీం సభ్యునిగా నియమించారు.ఈ నియామకాన్ని జాతీయ మానవ హక్కుల మండలి నేషనల్ చైర్మన్, ఫౌండర్ డాక్టర్ పి సంపత్ కుమార్, నేషనల్ కమిటీ సభ్యుల ఆమోదంతో ప్రకటించారు.ఈ సందర్భంగా విపూరి పరాంకుశం మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి జాతీయ స్థాయిలో బాధ్యతలు అప్పగించిన నేషనల్ చైర్మన్ డాక్టర్ పి సంపత్ కుమార్ , నేషనల్ కమిటీ సభ్యులకు,తెలంగాణ రాష్ట్ర చైర్మన్ సిహెచ్ వెంకటేశ్వర్లు, జిల్లా, మండల కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.భవిష్యత్తులో కూడా మానవ హక్కుల పరిరక్షణ, సామా జిక సేవా కార్యక్రమాల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు.

## జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్ జూన్ 2(విజన్ ఆంధ్ర ):**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్గొండ జిల్లా నకిరేకల్ మండల పరిధిలో మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు దశాబ్దాలపాటు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సాగిన తెలంగాణ ఉద్యమం ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం నేడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో తెలంగాణ అసాధారణ అభివృద్ధికి చిరునామాగా మారిందని పేర్కొన్నారు."ఉద్యమ తెలంగాణ.. ఉజ్వల తెలంగాణ"గా రాష్ట్రం రూపుదిద్దుకుందని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు, పరిపాలనా రంగాల్లో కొత్త రాష్ట్రం విశేష పురోగతి సాధించిందని ఆయన అన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని, రాష్ట్ర అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నవీన్ రావు, మారం వెంకట్ రెడ్డి ,పల్లె విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**దామరచర్ల: జూన్ 2 ( విజన్ ఆంధ్ర)**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను దామచర్ల మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు గ్రామపంచాయతీ కార్యాలయాలు తో పాటు పలు పార్టీలు , సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు లో వారు పోషించిన పాత్రను వారు , చేసిన త్యాగాలను కొనియాడారు.కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, ఆయా పార్టీల నాయకులు తెలంగాణ ఉద్యమ కారులు , ప్రజలు పాల్గొన్నారు.

## మామిడి సైదులు త్వరగా కోలుకోవాలి

**పెన్‌పహాడ్, జూన్ 2 (విజన్ ఆంధ్ర):**



రోడ్డు ప్రమాదంలో స్వల్పంగా గాయపడిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, యంగ్ ఇండియా రిపోర్టర్ మామిడి సైదులును మంగళవారం పెన్‌పహాడ్ సర్పంచ్ ఒగ్గు రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ధనియాకుల వెంకటేశ్వర్లు ఆయన నివాసంలో పరామర్శించారు. మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన సైదులు గత ఆదివారం రోడ్డు ప్రమాదానికి గురికాగా, విషయం తెలుసుకున్న నాయకులు, జర్నలిస్టులు ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.సైదులు కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనంతరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ధనియాకుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "జర్నలిస్టుల రక్షణ, క్షేమం మన అందరి బాధ్యతని పేర్కొన్నారు. సైదులు ధైర్యంగా ఉండాలని, ప్రెస్ క్లబ్ సభ్యులంతా ఆయనకు తోడుగా ఉంటారని" తెలిపారు. ఆయనకు మెరుగైన వైద్యం అందేలా చూస్తామని, త్వరలోనే ఆయన కోలుకుని మళ్లీ జర్నలిజం విధుల్లో చురుగ్గా పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆయనను పరామర్శించిన వారిలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బొల్లికొండ వీరస్వామి, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి మీసాల నాగయ్య, సంయుక్త కార్యదర్శి షేక్ సయ్యద్, విలేకరులు కత్తి ఉపేందర్, కట్టెల విజయ్ కుమార్, సతీష్, గంగారపు హరికృష్ణ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**శాలిగౌరారం, జూన్ 2 (విజన్ ఆంధ్ర)**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం,విద్య, వైద్యం, రహదారులు, సాగునీటి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని,ఉద్యమకారులకు సముచిత గుర్తింపు కల్పిస్తోందని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అన్నేబోయిన సుధాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరిగే నరసింహ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి,సర్పంచులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లింగరాజుపల్లి స్టేజి వద్ద బస్సులు ఆపాలి

**ఆత్మకూర్(ఎం) జూన్ 2 (విజన్ ఆంధ్ర)**

తొర్రూర్ వలిగొండ ప్రధాన రహదారిలో లింగరాజుపల్లి స్టేజి వద్ద బస్సులు ఆపాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ కి ఆత్మకూర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సోమిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వృద్ధులు రైతులు వలిగొండకు భువనగిరి గాని మోత్కూర్ తిరుమలగిరి వెళ్ళాలి అంటే చాలా ఇబ్బంది అయితుంది కావున తక్షణమే బస్సులు ఆపాలని వారు తెలిపారు.డిఎం స్పందించి బస్సులు ఆపేవిధంగా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వార్డ్ మెంబర్ మెట్టు జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పెన్‌పహాడ్, జూన్ 2( విజన్ ఆంధ్ర ):**



మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళ వారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ టి రాములు జెండాను ఎగురవేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఏ జానయ్య, మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల అధ్యక్షురాలు మంజుల, ఏపిఎం అంజయ్యలు వేడుకల్లో పాల్గొన్నారు.వ్యవసాయ కార్యాలయంలో ఏవో అనిల్ కుమార్, పెన్‌పహాడ్ గ్రామపంచాయతీలో సర్పంచ్ ఒగ్గు రవి, రైతు వేదికలో ఏఈఓ వెంకట్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వైద్య రంగానికి సంబంధించి ఆయుర్వేద వైద్యశాలలో తస్నీరు రాంప్రసాద్, పశు వైద్యశాలలో వైద్యాధికారి అనంతల వెంకన్న, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి రాజేష్ జెండాలను ఎగురవేశారు.విద్యాసంస్థల్లో భాగంగా బాలుర వసతి గృహంలో వార్డెన్ మాలిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి రవి, కేజీబీవీ పాఠశాలలో ఎస్ఓ ఆసియా జాబిన్ జెండా వందనం చేశారు. పిఎసిఎస్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మణ్ జెండాను ఆవిష్కరించారు.మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో స్థానిక సర్పంచులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీఓ బిస్ రాజేశ్వర్, ఏపీఓ రవి, పోలీస్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ఆయా కార్యాలయాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన చైర్‌పర్సన్

**భువనగిరి, జూన్2(విజన్ ఆంధ్ర):**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగాళ్ళ పల్లి శ్రీవాణి రవికుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెర వేరుస్తూ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి నేటికి 12 వసంతాలు పూర్తి చేసుకుందని అన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బంగారు తెలంగాణ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ రవి కుమార్ మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

**నార్కట్ పల్లి, జూన్ 02 (విజన్ ఆంధ్ర ):**



పట్టణంలోని స్ఫూర్తి కాలేజీ సమీపంలో గురిజ అశోక్ స్వామి నిర్మాణం చేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మంగళ వారం సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు గురిజ అశోక్ స్వామి ఉత్తర పల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనగాం బందారు గాలి ఆంజనేయులు ప్రత్యే క పూజలు పంచామృత అభిషేకం నూతన పట్టు చీరలలో అలంకరణ తులసి చామంతి గులాభి మల్లె మందారాల పూల దండతో భక్తులకు ఆకర్షనీయంగా అలంకరించి భక్తులకు అమ్మవారు దర్శ నం ఇచ్చారు. అర్చకులు మణికంఠ చారి చోల్లేటి శ్రీనివాసాచార్యులు ఆందోజు అమరేందర్ చారి గురుజ రామచంద్రులు గురిజ క్రాంతిఉపేందర్ చారి ( చార్మి ) మల్లబోయిన యాదయ్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చండూరులో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

చండూర్, జూన్ 2 (విజన్ ఆంధ్ర)



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చండూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి,అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడుతూ ప్రజలందరూ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ,కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాస్,కోడి సుష్మ వెంకన్న,కటకం రమేష్, కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య,మొగుదాల సత్తమ్మ,షేక్ ఖలీల్,షేక్ సలీమా షరీఫ్,వార్డ్ ఆఫీసర్లు జి.శ్రీరాములు,బి.సాయిరాం,ఏ. జగన్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యం. అరవింద్ రెడ్డి,బిల్ కలెక్టర్లు,ఆర్ పి లు,మున్సిపల్ సిబ్బంది,పాల్గొన్నారు.

## నేడు నకిరేకల్‌లో టియుడబ్ల్యూ జే (ఐ జే యు ) జిల్లా మహాసభ

నకిరేకల్ జూన్ 2 (విజన్ ఆంధ్ర ):



నేడు నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే టి యు డబ్ల్యూ జె ( ఐ జే యు) జిల్లా మహాసభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నకిరేకల్ లో జిల్లా మహాసభ జరిగే వినాయక ఫంక్షన్ హాల్ పరిశీలనతో పాటు అనంతరం జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మహాసభకు ప్రతి మండలం ప్రతి పట్టణం నుంచి జర్నలిస్టులు భారీగా తర రావాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం హక్కుల కోసం నిరంతరం కృషి చేసే ఏకైక సంఘం టి యు డబ్ల్యూ జె ( ఐజేయు) నని తెలిపారు. మహాసభలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అనేక ముఖ్యమైన తీర్మానాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతిజర్నలిస్టుకు అక్రిడిటేషన్ తోపాటు ఇంటి స్థలం ఇంటి నిర్మాణం, హెల్త్ కార్డుతో పాటు అనేక సౌకర్యాలను కల్పించడం కోసం టి యు డబ్ల్యూ జే నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు పులిమామిడి మహేందర్, మదనాచారి శ్రీను, చెరుకు సతీష్, రేపాల సతీష్, గండమల్ల రాములు, కందగట్ల శ్రీధర్ ,పరమేశ్, రాము, రవీంద్రాచారి, సాయి, రాజు ,నరసింహ రమేష్, శంకర్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

చిలుకూరు, జూన్ 02:(విజన్ ఆంధ్ర):



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చిలుకూరు మండల పరిషత్ ఆఫీస్ తో పాటు వివిధ శాఖల కార్యాలయలలో ఆయా అధికారులు ప్రజా ప్రతినిధుల సమక్షంలో జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, స్థానిక సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, పశు వైద్యాధికారి వీరారెడ్డి,పంచాయతీ కార్యదర్శి షరీఫ్ వుద్దీన్, అధికారులు మాజీ సర్పంచ్ లు పార్టీ ల నాయకులు విలేఖర్లు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన ఏపీవో ప్రశాంతి

సంస్థాన్ నారాయణపురం, జూన్ 2 విజన్ ఆంధ్ర :



సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను ఏపీవో ప్రశాంతి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కూలీలకు పనుల నిర్వహణ, కొలతల విధానం, నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించారు. పనులను నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని సూచిస్తూ, వాగుల శుభ్రపరిచే పనులు, పంటచేనులకు వెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉన్న ప్రాంతాల్లో కాల్వల ఏర్పాటు, గ్రామీణ రహదారుల మరమ్మతులు వంటి పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీలు ఉదయం వేళల్లోనే పనులకు హాజరై మొదటి ఫోటో నమోదు చేయాలని, మధ్యాహ్నానికి రెండో ఫోటో పూర్తి చేసిన అనంతరం ఇంటికి వెళ్లవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో టిఏ సైదులు, ఫీల్డ్ అసిస్టెంట్ ,చిలువేరు నరసింహ్మా , మేటీస్ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

గుండాల, జూన్ 02 (విజన్ ఆంధ్ర):



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుండాల మండలంలోని వెల్మజాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కచ్చిగళ్ళ మహేందర్, కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు ఆదినారాయణ అనంతుల జ్యోతి కిషన్ మధు బాలరాజు మంజుల ఉపేంద్ర వెంకటేష్ ప్రసన్న బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సంఘీ బాల కొమురయ్య కుమ్మగళ్ల దయాకర్ నిమ్మల మాధవరెడ్డి ఎలగందుల నాగరాజు మంద రాములు సంఘీ బాలరాజు కోల లక్ష్మయ్య పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు

చిట్యాల జూన్ 02 (విజన్ ఆంధ్ర)



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలంలో పలు గ్రామాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. పెద్ద కాపర్తి సర్పంచ్ కాటం వెంకన్న, ఆరెగూడెంలో సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్, నేరడలో సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఎలికట్టే గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, వెలిమినేడు పిఏసిఎస్ సెంటర్లో రఘుమారెడ్డి, జాతీయ పతాకాన్ని ఎగరవేసి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల త్యాగాలు,దశాబ్దాల పోరాటాల ఫలితంగానే తెలంగాణ స్వరాష్ట్ర కల సాకారమైందని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాతే మన నీళ్లు, నిధులు, నియామకాల స్వప్నం నిజమవుతోందని, గ్రామ గ్రామాన అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా గ్రామాలను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు సర్పంచులుగా, ప్రజాప్రతినిధులుగా నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మిర్యాలగూడ, జూన్ 02,( విజన్ ఆంధ్ర ):



మిర్యాలగూడ డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి జాతీయ పతాకం ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డిఓ ఎస్.రమణారెడ్డి, పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు, కోర్టు సముదాయంలో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.లావణ్యారాణి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ రంగయ్య, పశువైద్యశాలలో అసిస్టెంట్ డైరెక్టర్ జె. వెంకట్ రెడ్డి, ఎన్ఎస్పీ డివిజన్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపినాథ్, ఆర్టిసి డిపోలో డిఎం రామోహన్ రెడ్డి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనిఆకాంక్షించారు. బిఆర్ఎస్ కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, అలుగుబెల్లి అమరేందర్రెడ్డితో కలిసి జాతీయ జెండా, పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన నాయకుడు కెసిఆర్ నిరంతర పోరాట ఫలితంగానే ఆరు దశాబ్దాల తెలంగాణ కల సాకారమైందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుల సేవలను, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువరని అన్నారు. అమరవీరుల స్మారక స్థూపానికి, హౌసింగ్ బోర్డులోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దాతల సహాయం

పెన్ పహాడ్, జూన్ 2 ( విజన్ ఆంధ్ర ):



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల వేళ మండలంలోని గూడెపుకుంట తండా ప్రాథమిక పాఠశాలలో దాతలు తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. స్కూల్ విద్యార్థుల వసతుల కోసం దాతలు ముందుకు వచ్చి పెద్ద ఎత్తున విరాళాలు అందించడం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. పాఠశాలలో నిర్వహించిన జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ సంబరాలలో ప్రధానోపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ గుగులోత్ లచ్చిరాం నాయక్ సమక్షంలో దాతలు తమ సాయాన్ని అందజేశారు. పాఠశాల అభ్యున్నతిపై ఉన్న మక్కువతో సబ్ ఇంజనీర్ మిథున్ నాయక్ తండ్రి భూక్యా వెంకటేశ్వర్లు విద్యార్థుల ఫర్నిచర్ నిమిత్తం రూ. 24,000 నగదును విరాళంగా ఇచ్చి తన ఉదారతను చాటుకున్నారు. అదేవిధంగా గ్రామ నాయకులు, దాత గుగులోత్ బిక్షం పాఠశాల అవసరాల కోసం ఒక స్టీల్ బీరువాను బహుకరించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతో వారు చేసిన ఈ ఆర్థిక, వస్తు రూప సాయంపై ప్రధానోపాధ్యాయులు, గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుగులోత్ దుబ్ల, గ్రామ నాయకులు భూక్యా యాదగిరి, ఉపాధ్యాయులు పానుగోతు యాదగిరి, పంచాయతీ కార్యదర్శి బచ్చలకూరి సతీష్ పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు భూక్యా సురేష్, ధీరావత్ కౌసల్య, గుగులోత్ రాందాస్, గుగులోత్ బుజ్జి-వెంకన్న, మాలోత్ సాయి క్షిపన్, గ్రామ నాయకులు గుగులోత్ సేవా, భూక్యా గబ్బు, భూక్యా పంతుల్య, ఆశా కార్యకర్త మాలోత్ సుజాత, అంగన్‌వాడీ టీచర్ భూక్యా జ్యోతి లక్ష్మి, ఆయా ధరావత్ బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో యువత ఆత్మ బలిదానాల వల్లనే తెలంగాణ సిద్ధించింది

**మిర్యాలగూడ, జూన్ 02,( విజన్ ఆంధ్ర ):**



కోట్లాది ప్రజల దశాబ్దాల ఆకాంక్ష,ప్రత్యేక తెలంగాణ అస్తిత్వం కోసం ఎందరో యువకుల ఆత్మ బలిదానాలతో రాష్ట్రం సిద్ధించిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర సాధనలో ప్రాణాలర్పించిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగాలు అమూల్యమైనవని, వారి ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి చేయూతనందిస్తూ, ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, ఆర్డీవో రమణారెడ్డి, ఎంవిఐ చంద్రశేఖర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కమిషనర్ నర్రా శ్రీజారెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**చిట్యాల, జూన్ 02 (విజన్ ఆంధ్ర):**



తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా చిట్యాల పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్,తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో విజయ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో మనోహర్, పోలీస్ స్టేషన్లో సిఐ నాగరాజు, లు ఆయా కార్యాలయాలలో జాతీయ పతాకన్న ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పలువురు మాట్లాడుతూపోరాటాలు, త్యాగాలు,ఉద్యమాలు,ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు.అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ భవిష్యత్ అభివృద్ధిపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.స్వరాష్ట్రంలో ప్రజలు గౌరవంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోనే ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు, అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు సాకారం అయ్యాయని గుర్తుచేశారు. యువతకు భారీగా ఉపాధి అవకాశాలను కల్పిస్తూ రాష్ట్రం ముందంజలో ఉందని వివరించారు.భిన్న సంస్కృతులు, సాంప్రదాయాలకు నిలయమైన తెలంగాణ నేడు దేశంలోనే ఒక రోల్ మోడల్ రాష్ట్రంగా దూసుకుపోతోందని, ఈ ప్రగతి ప్రస్థానంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు,నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**తుంగతుర్తి, జూన్ 2 ( విజన్ ఆంధ్ర )**



తుంగతుర్తి మండలం రావులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చింతకుంట్ల మనోజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమర వీరులకు నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది చేసిన త్యాగాలు, పోరాటాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణం గా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగు తోందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని, గ్రామ ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పంటలు వేసుకోవాలి

**మునుగోడు, జూన్ 02(విజన్ ఆంధ్ర)**



మునుగోడు మండల పరిధిలోని కొరటికల్ గ్రామాలలో డీలర్ షాపులను మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ తనిఖీ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. రైతులందరూ వాతావరణ పరిస్థితిలకు అనుకూలంగా పంటలు వేసుకోవాలని అన్నారు, అలాగే ఒక వాన పడగానే గింజలు విత్తుకోవద్దని, భూమిలో వేడి పోయే వరకు అంటే రెండు నుంచి మూడు వానలు పడే వరకు ఆగి ఆ తరువాత విత్తుకోవడం వల్ల విత్తనాల ఖర్చు తగ్గుతుంది, లేదంటే మొదటిసారి విత్తినవి మొలకెత్తకపోతే మరల రెండోసారి పత్తి విత్తనాలు కొని విత్తుకోవాల్సి వస్తుంది అందుకే రెండు వానలు పడి భూమి మంచిగా తడిచాకనే విత్తనాలు విత్తుకోవాలని సూచించారు, పత్తి, వరి పంటలనే కాకుండా కంది, పెసర వంటి పంటలను కూడా వేసుకోవడం వలన బెట్ట పరిస్థితిలను తట్టుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. ఒక ఎకరం వరి పండించే నీటితో రెండు ఎకరాలు కంది, మూడు నుంచి నాలుగు ఎకరాలు పెసర వంటి పంటలను పండించుకోవచ్చు. అందువలన రైతులందరూ గమనించుకోవాల్సిందిగా కోరారు, వరి సన్న తక్కువ పంట కాల పరిమితి రకాలనే పండించడం వలన రైతులకు ఉపయోగంగా ఉంటుంది అని తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఉపాధి హామీ కూలీల ఆరోపణలు

**అనంతగిరి, జూన్ 02 (విజన్ ఆంధ్ర):**



అనంతగిరి మండలం వెంకట్రాపురం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ శివరాణి ఉపాధి హామీ పనులు అన్ని గ్రూపులకు సమానంగా కల్పించడం లేదని గ్రామస్తులు మంగళవారం ఆరోపించారు. ఈ విషయాన్ని వారు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు.గ్రామంలో పని కల్పనలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతోందని, కొన్ని గ్రూపులకు పనులు ఇవ్వకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ భర్త కూడా పనుల విషయాల్లో జోక్యం చేసుకుంటూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. పలుమార్లు సమస్యను చెప్పినా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై కార్యదర్శి నాగలక్ష్మి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల ఫిర్యాదు అందిందని తెలిపారు. ఇప్పటికే ఎంపీడీవో దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు పేర్కొని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఘనంగా తెలంగాణఆవిర్భావ దినోత్సవవేడుకలు.

**అనంతగిరి, జూన్ 02 (విజన్ ఆంధ్ర):**

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవని సందర్భంగా బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ...మన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి సాధించిన విజయాలను స్మరించుకునేందుకు గర్వకారణమైన రోజు, అనేక మంది అమరవీరుల త్యాగాలు, విద్యార్థుల పోరాటాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందనీ వారన్నారు .తెలంగాణ ఏర్పడిన తరువాత వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు వంటి అనేక రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగింది. ఈ అభివృద్ధి ఫలాలు ప్రతి పేద కుటుంబానికి, రైతుకు, యువతకు చేరేలా మనమందరం కృషి చేయాలి. వలస నాయకుల పాలనలో ప్రస్తుత తెలంగాణ వివక్షకు గురవుతుందనీ అబద్ధపు ప్రచారాలతో కాంగ్రెస్ గద్దెనెక్కి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని సాధించిన రాష్ట్రాన్ని బాగు చేయాలని లక్ష్యంతో కేసీఆర్ కృషి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ సర్పంచ్ గోపతి లలితమ్మ, వార్డు మెంబర్ లక్ష్మణ్, గుగులోతు శ్రీనివాస్ నాయక్, మండల సీనియర్ నాయకులు పి వీరయ్య, వెంకటప్పయ్య, బి ప్రసాద్,డి దావీదు, నాగరాజ్, ఏం చార్లెస్, శ్రీను, మోజెస్, వెంకటరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రామచంద్ర, నాగేశ్వరరావు, వెంకటరత్నం, శ్రీకాంత్, రవికుమార్, శ్రీను,పాల్గొన్నారు.

## దివిస్ ల్యాబ్ సహకారంతో ఏపూర్ పాఠశాల మరమ్మత్తులు

**చిట్యాల జూన్ 02 (విజన్ ఆంధ్ర);**




చిట్యాల మండల పరిధిలోని ఏపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) మైనర్ మరమ్మతుల నిమిత్తం లింగోజి గూడెంలోని డివిస్ ల్యాబ్స్ యాజమాన్యం సుమారు రూ.4 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ఈ నిధులతో చేపటనున్న భవన మరమ్మతులు, మౌలిక సదుపాయాల మెరుగుదల పనులకు ఈ రోజు ఉదయం పాఠశాల ప్రాంగణంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలెం మహేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి,విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడానికి డివిస్ ల్యాబ్స్ అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు.గతంలో కూడా ఈ సంస్థ రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టిందని గుర్తుచేశారు.పాఠశాల అభివృద్ధికి నిరంతరం తోడ్పడుతున్న డివిస్ ల్యాబ్స్ యాజమాన్యానికి పాఠశాల తరపున,గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. మోహన్ రెడ్డి, ఏపీసీ చైర్‌పర్సన్ శ్రీమతి పద్మ, ఉపసర్పంచ్ శ్రీ సైదులు, డివిస్ ల్యాబ్స్ ప్రతినిధులు,ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**మునుగోడు జూన్ 02(విజన్ ఆంధ్ర);**



తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలోనీ తహసిల్దార్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తహసిల్దార్ నేలపట్ల నరేష్ మండల అధికారులు నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ.పోరాటాలు, త్యాగాలు, ఉద్యమాలు,ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు.స్వరాష్ట్రంలో ప్రజలు గౌరవంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోనే ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు, అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు సాకారం అయ్యాయని గుర్తుచేశారు,యువతకు భారీగా ఉపాధి అవకాశాలను కల్పిస్తూ రాష్ట్రం ముందంజలో ఉందని వివరించారు. ఈ ప్రగతి ప్రస్థానంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు

## ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

**దేవరకొండ, జూన్ 2 (విజన్ ఆంధ్ర):**



దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామంలోని సంపతమ్మ ఫంక్షన్ హాల్ లో మంగళవారం శంకర నేత్రాలయం వైద్య బృందంచే ఎం వి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుకుంట్ల తిరుమల్ రెడ్డి ఎన్నారై సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరంను ఎం వి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మునుకుంట్ల వెంకటరెడ్డి, విద్యావతి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు, అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు, ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం మొదటి రోజు శిబిరానికి వచ్చిన వారికి కంటి పరీక్షలు నిర్వహిం చారు. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్న మునుకుంట్ల తిరుమల్ రెడ్డి ఎంవిఆర్ ఫౌండేషన్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ ఫౌండేషన్ సభ్యులు, శంకర నేత్రాలయం సిబ్బంది, గ్రామ నాయకులు,పాల్గొన్నారు.

## డాక్టర్ పెంటయ్య సేవలు అభినందనీయం

**కోదాడ, జూన్ 02 (విజన్ ఆంధ్ర):**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ పట్టణంలోని తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో వేడుకలు ఘనంగా జరిగాయి. సంఘం అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్క రించి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భం గా మూగజీవాలకు విశిష్ట సేవలు అందిస్తున్న వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. పెంటయ్యను సంఘం పక్షాన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీతా రామయ్య మాట్లాడుతూ డాక్టర్ పెంటయ్య ఒక జాతీయ అవార్డు, మూడు రాష్ట్ర అవార్డులతో పాటు 14 జిల్లా అవార్డులు అందుకోవడం ఆయన నిరంతర కృషికి నిదర్శనమన్నారు. మానవ వైద్యుల సహకారంతో పశు వులకు అరుదైన శస్త్రచికిత్సలు చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. సమాజంలో పశువుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని, పశుగ్రాసం, మేత విషయంలో రైతులు జాగ్రత్తలు వహించాలని డాక్టర్ పెంటయ్య కోరారు. ఈ కార్యక్రమములో కోదాడ యూనిట్ కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్,ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షులు వరకాల జానయ్య, ఉపాధ్యక్షులు గులాం యస్దని, భ్రమరాంబ, హాజీ నాయక్, జగిని శంభయ్య, తిరుపతమ్మ, బాలేమియా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు

**కోదాడ, జూన్ 02 (విజన్ ఆంధ్ర):**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన పార్టీ శ్రేణులకు, నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అమరవీరుల త్యాగాల ఫలంగా, సోనియా గాంధీ చొరవతోనే ప్రత్యేక తెలంగాణ సాకారమైందని ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, నాయకులు వెంకటరత్నం బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, చింతలపాటి శ్రీనివాసరావుతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్త ముసుగులో రాజకీయ డ్రామాలు వద్దు

**కోదాడ, జూన్ 02 (విజన్ ఆంధ్ర):**



సామాజిక కార్యకర్త ముసుగులో కొందరు వ్యక్తులు సోషల్ మీడియాను వేదికగా చేసుకుని కోదాడ అభివృద్ధిపై అసత్యాలు ప్రచారం చేయడం దురదృష్టకరమని కాం గ్రెస్ నాయకుడు రావెళ్ల కృష్ణారావు మండి పడ్డారు. అభివృద్ధి పనులు కళ్లముందు కనిపిస్తున్నా, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయడం వెనుక రాజకీయ స్వార్థం తప్ప మరొకటి లేదని విమర్శిం చారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నాయకత్వంలో కోదాడ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో అభి వృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యశా లలు, కోర్టు భవనం, మున్సిపల్ కార్యాలయం, ఇరిగేషన్ కార్యాలయం, కేంద్రీయ విద్యాలయం, చెక్‌డ్యామ్‌లు, డబుల్ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయన్నారు. అభివృద్ధి కనిపించకపోతే కళ్లను పరీక్షించుకోవాలి గానీ, ప్రజలను మభ్యా ఎట్టే ప్రచారాలు చేయకూడదు" అని ఆయన ఘాటు గా వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక సూచనలు చేయడం స్వాగతించదగ్గ విషయమే కానీ, సామాజిక కార్యకర్త పేరుతో రాజకీయ అజెండా అమలు చేయాలని చూస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. కోదాడ అభివృద్ధిని అడ్డుకునేలా లేదా ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని రావెళ్ల కృష్ణారావు స్పష్టం చేశారు. వాస్తవాలను వక్రీకరించి ప్రచారం చేసే వారిని ప్రజలు ఇప్పటికే గుర్తించారు. వారి డ్రామాలకు ఇక కాలం చెల్లింది" అని ఆయన అన్నారు.

## వ్యవసాయ భూముల్లో అక్రమ ప్లాట్ల విక్రయాలు..

### ?అధికారుల కుమ్మక్కుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం

### మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ఆరోపణ

**గట్టుప్పల్, జూన్ 2,( విజన్ ఆంధ్ర):**



నల్గొండ జిల్లా గట్టుప్పల మండలంలో స్థానిక వ్యవసాయ భూములను అక్రమంగా ఇండ్ల ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారని చండూరు మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ఆరోపించారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని సర్వే నంబర్లు 158, 159లో ఉన్న వ్యవసాయ భూములను ఒక్కో గుంట, రెండు గుంటల చొప్పున విభజించి ఇండ్ల ప్లాట్లుగా విక్రయిస్తున్నారని తెలిపారు. నిబంధనల ప్రకారం లే-అవుట్ అనుమతులు తీసుకోకుండా, రాళ్లతో రోడ్లు వేయకుండా కేవలం మట్టి రోడ్లు ఏర్పాటు చేసి ప్లాట్ల విక్రయాలు కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఇది పూర్తిగా చట్టవిరుద్ధమైన చర్య అయినప్పటికీ, స్థానిక తహసీల్దార్,గ్రామపంచాయతీ అధికారుల సహకారంతో ఈ వ్యవహారం సాగుతోందని ఆరోపించారు. గ్రామంలో అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్న వ్యక్తులతో పాటు బాధ్యులైన అధికారులపై కూడా ప్రభుత్వం విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ భూములను అక్రమం గా ప్లాట్లుగా మార్చి విక్రయించడం వల్ల భవిష్యత్తులో కొనుగోలుదారులు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు

**మునుగోడు జూన్ 02(విజన్ ఆంధ్ర);**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మునుగోడు మండల పరిధిలోని రావిగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ వరికుప్పల భువనేశ్వరి విజయకుమార్ గ్రామ పెద్దలు వార్డు మెంబర్లతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. పోరాటాలు, త్యాగాలు,ఉద్యమాలు,ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ వరికుప్పల భువనేశ్వరి విజయ్ కుమార్,ఉప సర్పంచ్ గుర్రం సత్తయ్య, పంచాయతీ సెక్రెటరీ లింగస్వామి, వార్డు మెంబర్లు, కొమ్ము మల్లేష్, గుర్రం సైదులు, బోల్ల సైదులు, అంగన్వాడి టీచర్ నాగమణి, ఆశ వర్కర్ వరికుప్పల లక్ష్మి, గ్రామ పెద్దలు,తదితరులు, పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నార్కట్ పల్లి,జూన్ 02:(విజన్ ఆంధ్ర)**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నార్కట్ పల్లి మండలంలోని వివిధ శాఖల కార్యాలయలలో, గ్రామ పంచాయతీ కార్యాల యాలలో ఆయా అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో జాతీయ జెండా ను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం స్థానిక మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రమేష్ కుమార్ , తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఆయా శాఖల కార్యాలయంలో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెర్రిపోతుల భరత్ గౌడ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ , చెర్వుగట్టు ధర్మకర్త ఇడుకుల్లా సంపత్ కుమార్,మాజీ ఎంపీటీసీ లు పాశం శ్రీనివాస్ రెడ్డి,పుల్లం ల ముత్తయ్య,చిరుమర్తి యాదయ్య, పాల్గొన్నారు.

## 21.50 లక్షల విరాళం అందజేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, జూన్ 02,( విజన్ ఆంధ్ర ):**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఎమ్మెల్యే తన సామాజిక సేవా నిరతిని చాటుకున్నారు. మారుమూల కృష్ణపట్టె తండాలో పుట్టి ఐఐటీలో ఆల్ ఇండియా 32వ ర్యాంకు సాధించిన అడవిదేవులపల్లి మండలం బంగారికుంట తండా చెందిన గిరిజన విద్యార్థి కుర్ర కృష్ణ ప్రసాద్ కు 50 వేల రూపాయల నగదు ప్రోత్సాహం అందిం చారు. గౌడ సంఘం భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయల చెక్కును సంఘం నాయకులకు అందజేశారు. ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ బిల్డింగ్ కు 6 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. మండలంలోని జప్తి వీరప్ప గూడెం రామాలయం నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల చెక్కును గ్రామ పెద్దలకు అందజేశారు. మొత్తంగా 21.50 లక్షల రూపాయ లను విరాళంగా అందజేసి తన సేవా తత్పరతను నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు, ప్రతిభగల విద్యార్థులకు, సామాజిక అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ భారతి రాగ్యా నాయక్, ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్, ధీరావత్ స్కైలాబ్ నాయక్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, దేశిడి శేఖర్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, బెజ్జం సాయి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యం

**నడిగూడెం, జూన్ 02 ( విజన్ ఆంధ్ర ):**



తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యా లయంలో 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దున్నా శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని దేశంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలి పేం దుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని పేర్కొన్నారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల సమగ్ర అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్, దున్న లింగయ్య, దున్నా మనిషా ప్రదీప్, పోలబోయిన విజయ నాగరాజు, బాణాల సతీష్ కుమార్, కాసాని సతీష్--శైలజ, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి--గోపీనాథ్, షేక్ నాజియా--రియాజ్, పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అనంతగిరి, జూన్ 02 (విజన్ ఆంధ్ర):అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యాలయం దగ్గర జాతీయ జెండాను గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు ఎగురవేశారుఈసందర్భంగా గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకపోతుందని అన్నారు గ్రామ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సౌమ్య, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కోదాడ, జూన్ 02 (విజన్ ఆంధ్ర):**

కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నాడు మలిదశ తెలంగాణ ఉద్యమంలో డాక్టర్స్ జేఏసీ తరపున తాము చేసిన దీక్షలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఎందరో త్యాగాల ఫలంగా సిద్ధించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే నేడు ప్రజలందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు.?రాష్ట్ర ప్రభుత్వ చొరవతో కోదాడ ప్రభుత్వ వైద్యశాల కార్పొరేట్ స్థాయిలో రూపుదిద్దుకుంటోందని డాక్టర్ దశరథ తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రత్యేక కృషి వల్ల రూ. 26 కోట్లతో ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. నియోజకవర్గ ప్రజల కోసం సిటీ స్కాన్ యంత్రంతో పాటు అధునాతన వైద్య సౌకర్యాలను అందుబాటులోకి రానున్నాయన్నారు. అతి త్వరలోనే 42 మంది వైద్యులతో కోదాడ ఆసుపత్రిలో ప్రజలందరికీ పూర్తిస్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందబోతున్నాయని ఆయన వెల్లడించారు. ఈ వేడుకల్లో డాక్టర్ నరసింహా నాయక్, షఫీ, సిస్టర్ మంగమ్మ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు సొసైటీ ఐడీ కార్డుల పంపిణీ

**నడిగూడెం, జూన్ 02 ( విజన్ ఆంధ్ర ):**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీటీసీ గుండు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం కల్లుగీత వృత్తిదారులకు సొసైటీ సభ్యత్వ ఐడీ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఎలాంటి లైసెన్సులు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కల్లుగీత కార్మికులకు ఐడీ కార్డుల పంపిణీతో ఆ సమస్యలకు పరిష్కారం లభించిందన్నారు. ఇకపై వారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు అర్హులవుతారని తెలిపారు.ఇన్నాళ్లుగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందని గీత కార్మికులకు ఇకపై అన్ని ప్రభుత్వ ప్రయోజనాలు అందాలని ఆకాంక్షించారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏలుగూరి నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ గుండు శ్రీను, వార్డు సభ్యు దు మామిడి రామకృష్ణ, గీత కార్మికులు కాసాని వెంకన్న, గుండు శ్రీను, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కాసాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నడిగూడెం, జూన్ 02 ( విజన్ ఆంధ్ర ):**



మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్. సూరయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జి. అజయ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎండీఓ మల్సూర్ నాయక్, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ వాణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మసరం శ్రీనివాస్, కొల్లు లక్ష్మీనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయ నాయక్, బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కరుణ, జాతీయ జెండాలను ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ఆయా కార్యాలయాల సిబ్బందితో పాటు ప్రముఖ నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, చిల్లంచర్ల సత్యనారాయణ, వీరబాబు, పాల్గొన్నారు

## శంకరమ్మను కలిసిన భార్గవ్

**పాలకవీడు జూన్02 (విజన్ ఆంధ్ర)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమర వీరుడు శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మను.జాన్పహాడ్ గ్రామ 9 వ వార్డు సభ్యుడు, బి ఆర్ ఎస్ నాయకుడు బొడ్డుపల్లి భార్గవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# ఐఐటీలో సీటు సాధించిన బెట్టే తండా విద్యార్థి అనిల్ కుమార్

**పాలకవీడు, జూన్02 (విజన్ ఆంధ్ర):**



సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం బెట్టే తండాకు చెందిన విద్యార్థి అనిల్ కుమార్ ప్రతిష్ఠాత్మక ఐఐటీలో సీటు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు.ఇటీవల ప్రకటించిన ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అనిల్ కుమార్ ఐఐటీలో ప్రవేశానికి అర్హత సాధించాడు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి జాతీయ స్థాయి విద్యాసంస్థలో సీటు సాధించడం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన పాలకవీడు తహసీల్దార్ కేసి ప్రమీల

**పాలకవీడు జూన్ 02 (విజన్ ఆంధ్ర)**



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం, పాలకీడు మండలం తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న కేసి ప్రమీల డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందారు. రెవెన్యూ శాఖలో ఆమె అందించిన సేవలు, పరిపాలనా సామర్థ్యం, ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిన చొరవకు గుర్తింపు గా ప్రభుత్వం ఈ పదోన్నతిని కల్పించింది. తహసీల్దార్‌గా పనిచేసిన కాలంలో భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రెవెన్యూ పరిపాలనలో సమర్థవంతమైన విధానాలతో ప్రజల ప్రశంసలు పొందారు. డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, వివిధ వర్గాల ప్రజలు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

**గట్టుపల్ జూన్ 2: (విజన్ ఆంధ్ర )**

నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం తెరటుపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, బొట్ట మణిదీప్ (19) మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. మణిదీప్ ఆత్మహత్యకు గల కారణాలను గుర్తించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని మృతుడి కుటుంబ సభ్యులు పోలీసులను కోరారు.ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు స్థానిక ఎస్సై సంజీవరెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు విచారణలో తెలియాల్సి ఉంది.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

**దేవరకొండ, జూన్ 2 (విజన్ ఆంధ్ర):**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం దేవరకొండ పట్టణంలోని ఆర్డిఓ, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల ముందు ఎమ్మెల్యే బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధ్యం చేసిన సోనియమ్మ కు దేవరకొండ ప్రాంత ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సాధన కోసం ఎన్నో ఏళ్ల పాటు జరిగిన ఉద్యమాలు, ధర్నాలు, నిరాహార దీక్షలు, విద్యార్థుల పోరాటాలు, ఉద్యోగుల సమ్మెలు, అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల అంకితభావం ఫలితంగానే నేడు మన తెలంగాణ రాష్ట్రం అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు,అమరవీరులకు, ప్రజా పోరాట యోధులకు వినమ్ర నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు,అధికారులు, కౌన్సిలర్లు, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీజిల్ డ్రమ్‌లు తరలిస్తుండగా లోడర్ బోల్తా.. ఇద్దరు కార్మికుల మృతి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 2 విజన్ ఆంధ్ర**



మండలంలోని పిల్లాయిపల్లి గ్రామ సమీపంలో గల శివగంగా అగ్రిగేట్స్ క్రషర్ మిల్ వద్ద విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్ఐ భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. క్రషర్ మిల్‌కు చెందిన హిందూస్తాన్ వీల్ లోడర్‌పై డీజిల్ డ్రమ్‌లను క్వారీ ప్రాంతానికి తరలిస్తున్న సమయంలో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లోడర్‌పై ప్రయాణిస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం వివిధ ఆసుపత్రులకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఇద్దరు కార్మికులు మృతి చెందారు. మృతులను జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన నిరంజన్ (21), సతీష్ కుమార్ (22)గా గుర్తించినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గాయపడిన వారి వాంగ్మూలాలు నమోదు చేసి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు, వాహనం సాంకేతిక పరిస్థితి, డ్రైవర్ నిర్లక్ష్యం, యాజమాన్యం బాధ్యతలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎస్ఐ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 2 విజన్ ఆంధ్ర:**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు నర్రి నరసింహ ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి తెలంగాణ సాధనలో తమ జీవితాలను త్యాగం చేసిన అమరవీరులను తలుచుకొని నివాళులర్పించారు. ఉద్యమ నాయకులు కేసీఆర్ అకుంఠిత దీక్ష వలనే తెలంగాణ ఆవిర్భావం సాధ్యమైందని అన్నారు.తెలంగాణ ప్రజలందరికీ శాశ్వత గుర్తింపును కల్పించిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు. అనంతరం జాతీయ జెండాను,పార్టీ జెండాను అధ్యక్షులు నర్రి నరసింహ ఎగురవేశారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచులు

**ఆత్మకూరు (ఎం), జూన్ 2 (విజన్ ఆంధ్ర)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలంలోని సర్వేపల్లి పారుపల్లి తిమ్మాపురం గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి దయ్యాల మాధవి శ్రీనివాస్ కోసన లక్ష్మీ కిష్టయ్య ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరవై ఏళ్ల కళా సాకారం కావడంలో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ తల్లికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామపంచాయతీ సిబ్బందికి నిత్యవసర సరుకులు అందజేసిన స్థానిక సర్పంచులు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఉపసర్పంచ్లు వార్డ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం

**నార్కట్ పల్లి, జూన్ 02(విజన్ ఆంధ్ర ):**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సైన్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర సాధన దశాబ్దాల త్యాగాలు, పోరాటాలు, అమరుల రక్తాలతో సాధించిన చారిత్రాత్మక విజయమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకుంటూ, వారి త్యాగాలు వృథా కాకుండా ఉండేలా రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి పౌరుడూ నూతన సంకల్పంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ మాత్రమే కాకుండా భారత్ దేశ అభివృద్ధి కోసం కూడా మనం మన పాత్రను బాధ్యతగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆచార్య ఆకుల రవి, ఆచార్య రేఖ ఆచార్య వసంత, ఆచార్య శ్రీదేవి, ఆచార్య అలువాల రవి, డా జి ఉపేందర్, డా మిరియాల రమేష్, డా వెంకటరమణారెడ్డి, డా ప్రశాంతి, డా మురళి, డా శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.